

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 22 మే 2024




## 21కి 21 గెలవబోతున్నాం

* జనసేన నుండి 21 మంది ఎమ్మెల్యేలు శాసనసభలో అడుగుపెడుతున్నారు
* శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యూహం, శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవం, బీజేపీ మద్దతు ఫలించాయి
* జూన్ 4 తరువాత కూటమి ప్రభుత్వం ఏర్పడనుంది
* వర్చువల్ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు

శతఘ్ని న్యూస్: అన్ని సర్వేలు, మీడియా సంస్థల నివేదికలు కూటమి అధికారంలోకి రానున్నట్లు చెబుతున్నాయని.. ముఖ్యంగా జనసిన పోటీ చేసిన 21 కి 21 స్థానాల్లో గెలవబోతున్నట్లు సమాచారం ఉన్నదని జనసిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో జనసిన పక్షాన పోటీ చేసిన అభ్యర్థులతో మంగళవారం సాయంత్రం నిర్వహించిన వర్చువల్ సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు. ఎన్నికల సందర్భంగా ఎదురైన సవాళ్లు, ఏ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ఎలా నడిచిందనే అంశాలు అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులంతా వారి అనుభవాలను పంచుకున్నారు.

శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ “జనసిన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వ్యూహం, తెలుగుదేశం పార్టీ అదినేత శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవం, భారతీయ జనతా పార్టీ పెద్దల మద్దతు ఫలించాయి. కూటమికి పట్టం కట్టాలని ప్రజలు తీర్పునిచ్చారు. జూన్ 4 తరువాత కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతుంది. జనసిన నుంచి 21 మంది ఎమ్మెల్యేలు శాసనసభలో అడుగుపెడుతున్నారు. ఎవరి నియోజకవర్గాల్లో వారు పరిస్థితులను బట్టి ఇబ్బందులు ఎదుర్కొని అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్లారు. మనందరికీ ఎన్నెముక శ్రీ పవన్ కళ్యాణ్ గారు. 17 ఏళ్ల రాజకీయ అనుభవం, 10 సంవత్సరాలుగా పార్టీని ముందుకు నడిపిస్తున్న తీరు, ఆయన కష్టం, శారీరకంగా, మానసికంగా ఎంత ఒత్తిడి తీసుకుని ముందుకు వెళ్లారో ప్రత్యక్షంగా చూశాము. శ్రీ పవన్ కళ్యాణ్ గారు కష్టం వృథా కారాదన్న ఉద్దేశంతో అంతా ఐకమత్యంగా పని చేశారు. ఈ ఎన్నికల్లో పరిస్థితులు వైసీపీకి ఏ మాత్రం అనుకూలంగా లేవు. ప్రతి చోటా జనసైనికులు ముందుండి ఎన్నికల ప్రక్రియను అద్భుతంగా నడిపించారు. టీడీపీ, బీజేపీ పోటీ చేసిన నియోజకవర్గాల్లో సైతం యుద్ధం చేయాల్సి వస్తే జనసైనికులు, వీర మహిళలు గట్టిగా నిలబడ్డారు. వైసీపీ దుష్టపరిపాలన అంతం చేసి, ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా మనందరి ఆలోచన ఉండాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు పూనుకోకపోతే రాష్ట్రం మళ్ళీ భూ బకాసురుల దోపిడీకి బలైపోయే పరిస్థితి వచ్చేద”న్నారు.

## ప్రతి ఒక్కరూ జనసేనకు బలంగా నిలబడ్డారు

* జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు

శతఘ్ని న్యూస్: ఈ ఎన్నికల్లో పట్టణ ప్రాంతాలతోపాటుగా గ్రామీణ ప్రాంత ప్రజలు జనసేనకి అండగా నిలిచారు అని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. మనం పోటీ చేసిన ప్రాంతాల్లో జనసేనకు, ఇతర నియోజకవర్గాల్లో కూటమికి బలంగా నిలబడ్డారు. పోలింగ్ శాతం అధికంగా నమోదు కావడం కూడా కూటమికి కలిసొచ్చే అంశమని అన్నారు. రాష్ట్రం కోసం మన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎంతగా తపనపడ్డారు, ఎంత త్యాగం చేశారో ప్రజలు గ్రహించారు అని చెప్పారు. జూన్ 4న మంచి ఫలితాలు అందుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బి. మహేందర్ రెడ్డి, అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి శ్రీ పి.హరిప్రసాద్, జాతీయ మీడియా అధికార ప్రతినిధి శ్రీ అజయ్ కుమార్ వేములపాటి, పార్టీ నాయకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, పోటీ చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.




## అళహరి సుధాకర్ మీద అవాకులు చివాకులు పేలితే తస్మాత్ జాగ్రత్త: కావలి జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: కావలి, జనసేన కావలి నియోజకవర్గ నేతగా పార్టీ బలోపేతానికై అళహరి సుధాకర్ చేస్తున్న కృషిని చూసి ఓర్వలేని కొందరు జనసేన కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అళహరి సుధాకర్ పై దుర్మార్గపు వ్యాఖ్యలకు ఆరోపణలకు పాల్పడడం హేయమైన చర్య అని కావలి నియోజకవర్గ జనసేన నేతలు మండిపడ్డారు. కావలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన వారు.. గత రోజున జనసేన నేతలు అన్న పేరుతో కొందరు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, అలహరి సుధాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మా అళహరి సుధాకర్ మీలాగా దిగజారే వారు కాదు, నియోజకవర్గం అంటే కావలి టౌన్ వరకే పరిమితము కాదు నాలుగు మండలాలు కూడా బలోపేతం చేసిన వ్యక్తి అని, దమ్ముంటే ఆధారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా అలహరి సుధాకర్ తో కలసి పనిచేసిన నేతలు నేడు ఎన్నికల సమయంలో కావలి నియోజకవర్గ ఇన్చార్జిగా అళహరి సుధాకర్ ను తొలగించాలని వ్యాఖ్యలు చేయడం. వారి స్వార్థపూరిత రాజకీయాలకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. జనసేన కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అలహరి సుధాకర్ ఆయన వర్గం నేతలు వైసీపీకి వత్తాసు పలికారంటూ తమపై బురద చల్లేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. వాస్తవ పరిస్థితులలో వైసిపి నుండి అళహరి సుధాకర్ కు ముడుపులు అందినట్లు నిరూపించగలరా అంటూ ప్రశ్నించారు. కావలి నియోజకవర్గంలో ఓటు కూడా లేని నేతగా అలహరి సుధాకర్ ను పేర్కొనడం వారి అవివేకానికి అద్దం పడుతుందని, అళహరి సుధాకర్ కావలి పట్టణంలో ఓటు వేశారని గుర్తు చేశారు. ఇకనైనా దుర్మార్గపూరిత యోచనలతో దుష్ప్రచారాలకు దిగడం మానుకోకుంటే రానున్న రోజులలో సరైన రీతిలో బుద్ధి చెప్తామని, చట్టపరంగా చర్యలను చేపట్టేందుకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో నాయకులు టౌన్ కమిటీ మెంబర్ మస్తాన్, కూర్డినేటర్ సుధీర్, రూరల్ మండల అద్యక్షుడు వెంకయ్య, అల్లూరు మండల ఉపాధ్యక్షుడు పడకల నాని, దగదర్తి మండల అధ్యక్షుడు వెంకట్ యాదవ్, బోగోలు మండల అధ్యక్షుడు వెంకటేష్ తిరుమలశెట్టి, యూత్ కో ఆర్డినేటర్ చంటి, ఐటి ఇంచార్జి బాలు, రూరల్ నాయకులు బాలు, అగస్టిన్, రాజేష్, బాబు వీర మహిళలు లక్ష్మి, సాహితీ, హెలెన్ లిఖిత తదితర నాయకులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 22 మే 2024







## అయితాబత్తుల ఆనందరావుని కలిసి అభినందనలు తెలిపిన కాపు బలిజ సంక్షేమ సేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం, కాపు బలిజ సంక్షేమ సేన రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బసవా చినబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి బాబులు కోనసీమ జిల్లా కె.ఎస్.ఎస్ అధ్యక్షులు తిక్క శేషుబాబు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రదాన కార్యదర్శి పప్పుల నానాజీ, కె.ఎస్.ఎస్ జిల్లా కార్యదర్శి కొల్లా రామ్మోహన్ రావు, కోనసీమ జిల్లా కె ఎస్ ఎస్ ఉపాధ్యక్షులు నల్లా రెడ్డి నాయుడు, కె.ఎస్.ఎస్ ఆక్వా సేన ప్రధాన కార్యదర్శి పలచోళ్ళ సూర్య ప్రకాష్, కోనసీమ జిల్లా యువత అధ్యక్షులు కంకిపాటి గోపి, కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల బిందాస్, అమలాపురం నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు తిక్క దొరబాబు, కె ఎస్ ఎస్ అమలాపురం నియోజకవర్గం అధ్యక్షులు పోలిశెట్టి మహేష్, గోకరకొండ సూరిబాబు, ఇసుక పట్ల రఘుబాబు, అమలాపురం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుని కలిసి పూలబొకేతో సత్కరించి ఆనందరావుకి విజయం తధ్యమని అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ముందుగానే ఆనందరావుకి అభినందనలు తెలియపరిచి రాబోయే రోజుల్లో మీరు ఊహించని మంత్రి పదవి మీ ఇంట కొలువై ఉంటుందని కాపు బలిజ సంక్షేమ సేన కార్యవర్గ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేసారు.

## సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలి: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, ఏ సమస్యపైన అయినా ప్రభుత్వం నిర్లిప్తత వీడి ముందుగా స్పందిస్తే రాబోవు ఎన్నో విపత్కర పరిస్థితులను నివారించవచ్చని జనసేన సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో బాలాజి విలేకర్లతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని, సరైన సమయంలో సరైన విధంగా స్పందిస్తే సమస్యలు పరిష్కారమౌతాయని సూచించారు. వర్షాలు కురిసినప్పుడు సీజనల్ వ్యాధులు విజృబించే అవకాశం ఉందని, ఇందుకు ప్రధానంగా బలయ్యేది కూలీనాలి చేసుకొనే పేదప్రజలేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు గ్రామాలలో జ్వరాలు, విరేచనాలు, వాంతులు, జలుగు, దగ్గు వంటి వ్యాధులు ప్రబలు తున్నాయని బాలాజి ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించడంతో అభివృద్ధి కార్యక్రమాలు అటకెక్కాయని ఆరోపించారు. పంచాయితీల్లో పారిశుధ్య నిర్వహణ ఆధ్వాన్నంగా తయారైనా, వర్షాలతో ప్రజారోగ్యం మరింతగా క్షీణిస్తున్నా నిధులు లేకపోవడంతో తామేమి చేయలేమని ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయితీ అధికారులు చేతిలెత్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన 14, 15 ఆర్థిక సంఘం నిధులను యథావిధిగా గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలని కోరుతూ పలు పంచాయతీల సర్పంచులు ఆందోళనలు నిర్వహించినా స్పందన కరువైందన్నారు. కురుస్తున్న వర్షాలతో ప్రజారోగ్యం క్షీణించకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని బాలాజి డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక నిధులు కేటాయించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో మురుగునీటి వ్యవస్థను మెరుగుపర్చాలని, సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న మాత్రాన సమస్యలు పరిష్కారం కాకపోగా జఠిలం అయ్యే అవకాశం ఉందన్నారు.

## దండగల భార్గవికి అండగా నిలిచిన మనుబోలు గ్రామస్థులు




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, మనుబోలు 1998-99 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు గూడూరు నరసింగరావు పేటలో ఉండే దండగల భార్గవికి జరిగిన విషాద సంఘటన సోషల్ మీడియా గ్రూప్ ద్వారా చూసి నిజమని తెలుసుకుని వారికి వైద్యం నిమిత్తం సాయంగా మిత్రులందరి తరపున పెద్దలు చిట్టమూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఖాదర్ వల్లీ, రమేష్, కోటిరెడ్డి వారి కుటుంబ సభ్యులైన భార్గవి అమ్మమ్మ కోటమ్మకి రూపాయలు 11,863/- నగదు ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్యమే మానసిక బలం అని ధైర్యంగా ఉండాలని మంచిగా వారి పాప క్షేమంగా ఇంటికి రావాలని చెప్పారు.

## ఏ.బి.వెంకటేశ్వరరావుకి గౌరవ ప్రద విరమణ ఇవ్వాలని పాశం నాగబాబు డిమాండ్



శతఘ్ని న్యూస్: నూజివీడు, గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు బలై అన్యాయంగా సస్పెన్షన్ల మీద సస్పెన్షనలు విధిస్తూ అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టినా బెదరకుండా ఎదిరించి పోరాడి క్యాట్ ఆదేశాల మేరకే అయన మీద సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని తీర్పు ఇచ్చినా నేటికీ ఎలాంటి స్పందనా లేదు. మరో 13 రోజుల్లో పదవి విరమణ కాబోతున్న సీనియర్ ఐ.పి.ఎస్ అధికారి ఏ.బి. వెంకటేశ్వరరావుకి వెంటనే గౌరవ ప్రద విరమణ సత్కరణ ఇవ్వాలని నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ప్రభుత్వాన్ని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమీటి సభ్యులు, నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు డిమాండ్ చేయడం జరిగింది.

## షాజహాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలుసుకున్న బలిజ సేవా సమితి అధ్యక్షులు

శతఘ్ని న్యూస్: మదనపల్లి సేవాసమితి బిపిఎల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విజయలక్ష్మి ఫర్నిచర్స్ భాస్కర్, శ్రీనివాస్ సూపర్ మార్కెట్ శ్రీనివాస్, పెట్రోల్ బంక్ సూరి, రాజ్ భవన్ రాజా, రామాంజనేయులు, గాజుల బాను, రామచర్లపల్లి యుగంధర్, ఎం.సి.టి.వి శ్రీనివాస్, గాజులు భాను, సోక్కం వేణుగోపాల్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం లు మదనపల్లి తెదేపా అభ్యర్థి షాజహాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి టిడిపి బిజెపి జనసేన అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని తెలిపారు. జూన్ 4 తర్వాత వైసిపి ఎన్ని చర్యలకు పాల్పడిన సమన్వయంతో ఉండాలని జనసేన నాయకులు శివరాం స్పష్టం చేశారు.



## కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, మాజీ ముఖ్యమంత్రి మరియు రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ వారి కార్యాలయములో మంగళవారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 22 మే 2024







## పులివర్తి నానిని కలిసిన తిరుపతి బ్రాహ్మణ సమాజ సభ్యులు



శతఘ్ని న్యూస్: చంద్రగిరి, నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని వారి స్వగృహములో, అక్కడికెల్లి బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు మరియు టిడిపి పార్టీ పార్లమెంట్ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు భీమాస్ బాలాజీ నేతృత్వంలో పులివర్తి నానిని కలిసి సంపూర్ణ ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాస్వామ్యంలో మమేకం కావాలని కాంక్షించారు. వారితో తిరుపతి జనసేన మహిళా నాయకురాలు లావణ్య పాలఘాట్, రాష్ట్ర టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు చిత్రపు హనుమంతరావు, మరియు తిరుపతి బ్రాహ్మణ సమాసం నాయకులు ప్రసాద్, కృష్ణమూర్తి, మోహన్ రావు, పట్టాభి, డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దాశరథ దళాయికి అండగా హనుమాన్ హెల్పింగ్ హాండ్స్




శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, కవిటి మండలం డి.గోనపపుట్టుగా పంచాయతీ వి.జల్లుపుట్టుగా గ్రామానికి చెందిన దాశరథ దళాయి గత కొన్ని సంవత్సరాలుగా కడుపులో పేగులు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. వారిది చాలా నిరుపేద కుటుంబం కష్టపడి పనిచేసే తప్ప పూటగడవని పరిస్థితి. అలాంటి వ్యక్తికి ఇంత పెద్ద వ్యాధి రావడంతో ఇంట్లో వారు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ విషయం హనుమాన్ హెల్పింగ్ హాండ్స్ సంస్థకు తెలిసింది. వెంటనే హనుమాన్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు తమ వంతుగా వైద్య ఖర్చుల నిమిత్తం 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి దాశరథకి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ హెల్పింగ్ సంస్థ సభ్యులు విజయ్, ప్రవీణ్, మోహన్, ప్రియాంక, ఇంద్ర, శైలజ పాల్గొన్నారు.

## వైసీపీ పతనాన్ని చూసేందుకు దేశం మొత్తం ఎదురుచూస్తోంది: మాదాసు నరసింహ.




శతఘ్ని న్యూస్: రైల్వే కోడూరు, వైసీపీ నేతల ప్రకటనలన్నీ మేకపోతు గాంభీర్యమే,నైరాశ్యంలోమునిగిపోయిన కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపేందుకే దింపుడుకళ్ళెం ఆశలు రేపుతున్న వైసీపీ నేతలు. ఐదేళ్ల వైసీపీ అరాచకపాలన అంతానికే రికార్డు స్థాయిలో ఓటింగులో పాల్గొన్న ప్రజలు.

కూటమి విజయంలో జనసేనది కీలకపాత్ర, వైసీపీ అరాచాకలకు అడ్డుగోడగా నిలిచిన జనసేన శ్రేణులు, కూటమి అభ్యర్థుల విజయానికి పూర్తిస్థాయిలో శ్రమించిన జనసైనికులు, కూటమికి పూర్తిస్థాయిలో బదిలీ అయిన జనసేన ఓట్లు, టీడీపీ, బిజెపిల అనుభవానికి జనసైనికుల పోరాటపటిమ తోడుగా నిలవడంతో కూటమికి భారీ విజయం ఖరారైంది, జూన్ 4 విజయోత్సవ సంబరాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలంటూ మాదాసు నరసింహ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆదాడ మోహన్ రావు



శతఘ్ని న్యూస్: పార్వతీపురం, రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డివిజి శంకర్ రావుని పార్వతీపురం జనసేన పార్టీ సమన్వయకర్త ఆదాడ మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పార్వతీపురం మన్యం జిల్లాలో ఎస్టి ప్రజల జీవనస్థితిగతులు మరియు వారి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తులో ఎస్టీ ప్రజల అభివృద్ధికి తగిన విధంగా సహాయం అందించాలని వినతిపత్రం అందించడం జరిగింది.









